# కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్, మచిలీపట్నం

నెం. 1/యల్.టి.డబ్ల్యు- బారోయింగ్స్/2025-26 తేది :17.09.2025.

## మెమో

విషయము : దీర్ఘకాలిక అప్పులు – అప్పులు పూర్తిగా చెల్లింపు జరిగిన పిదప ఋణగ్రహీత తాలూకు తనఖా బాండును వాపసు యిచ్చుట – గురించి.

సూచిక: 1. మన బ్యాంకు సర్క్యులరు నెం.1/యల్.టి.డబ్ల్యు-బారోయింగ్స్ 2007-08; తేది.17.01.2008.
2. మన బ్యాంకు సర్క్యులరు నెం.1/యల్.టి.డబ్ల్యు-బారోయింగ్స్ 2009-10; తేది.11.03.2010.

దీర్ఘకాలిక అప్పులు పూర్తిగా చెల్లింపు అయిన (LT Loans Fully Repaid) అనంతరము ఋణగ్రహీత తాలూకు తనఖా బాండును సంఘములు బ్యాంకు కేంద్ర కార్యాలయము నుండి వాపసు పొంది తిరిగి ఋణగ్రహీతకు యివ్వవలసియున్నది. మీ బ్రాంచి యొక్క తనఖా బాండ్లు 2014 సంవత్సరము వరకు సంఘముల వారీగా వేరుచేసి బాండ్ల వివరములు తెలుపు జాబితాలతో సహా పంపబడుచున్నవి.

సదరు తనఖా బాండ్ల తాలూకు అప్పులు అన్నియు దాదాపు కాలపరిమితి ముగిసినవి. చాలా వరకు అప్పులు పూర్తిగా చెల్లింపు జరుగు అవకాశము కలదు. పూర్తిగా చెల్లింపు జరిపిన సభ్యుల యొక్క దీర్ఘకాలిక అప్పుల తనఖా బాండ్లను వాపసు కోరుచూ సంఘముల నుండి ప్రతిపాదనలను సంఘ పాలకవర్గ తీర్మానముతో సహా పొందిన అనంతరము బ్రాంచి మేనేజరు, సూపరువైజరు అప్పులు పూర్తిగా చెల్లింపు జరిగినవి రూఢి చేసుకొని రెండు కాపీలు ఎకనాలెడ్జ్‌మెంట్ (Acknowledgment)ను తీసుకుని బాండ్లను సంఘమునకు వాపసు యిచ్చి ఒక కాపీ ఎకనాలెడ్జ్‌మెంట్‌ను కేంద్ర కార్యాలయమునకు పంపవలెను. సంఘములు బాండ్లు వాపసు కోరవలసిన నమూనా ఫారము, ఎకనాలెడ్జ్‌మెంటు మరియు తీర్మానపు నమూనా ఫారములను యిందుతో జతచేయబడినవి.

బ్రాంచి నుండి తనఖా బాండ్లును తీసుకున్న సంఘములు తక్షణమే అప్పులు పూర్తిగా చెల్లించిన సంబంధిత మెంబర్లకు లోన్ లెడ్జరు, మార్టిగేజి రిజిష్టరు నందు ఒరిజినల్ తనఖా బాండు ముట్టినదని సంతకము తీసుకొని తనఖా బాండును వాపసు యివ్వవలెను.

పూర్తిగా చెల్లింపు జరగని అప్పుల తనఖా బాండ్లను బ్రాంచి మేనేజరు సంఘములకు వాపసు యివ్వరాదు. పూర్తిగా తీర్మానము కాని అప్పుల తాలూకు తనఖా బాండ్లను బ్యాంకు నందు మేనేజరు మరియు సూపరువైజర్ల జాయింట్ సేఫ్ కస్టడీలో వుంచవలెను. అప్పులు పూర్తిగా తీర్మానము అయిన అనంతరము సంఘము బ్రాంచి నుండి బాండ్లను వాపసు పొంది తిరిగి మెంబర్లకు పైన తెలిపిన పద్ధతిలో వాపసు యివ్వవలెను.

కావున, బ్రాంచి చీఫ్‌మేనేజరు/మేనేజరు, సూపరువైజరు మరియు సంఘ ముఖ్య కార్యనిర్వహణాధికారులు పైన తెలిపిన సూచనలు గ్రహించి దీర్ఘకాలిక అప్పుల తనఖా బాండ్లను మెంబర్లకు వాపసు యివ్వవలసినదిగాను మరియు సంఘము నుండి పొందిన ఎకనాలెడ్జ్‌మెంటులను తేది.30.09.2025 లోగా కేంద్ర కార్యాలయములోని దీర్ఘకాలిక ఋణముల విభాగము వారికి పంపవలసినదిగా ఆదేశించడమైనది.

ముఖ్య కార్యనిర్వహణాధికారి

జతపర్చడమైనది:
1. సంఘము వారి ధరఖాస్తు నమూనా
2. ఎకనాలెడ్జ్‌మెంట్ మరియు తీర్మానము నమూనా
3. సంఘముల వారీ తనఖా బాండ్ల జాబితా.

**టు:**
బ్రాంచి చీఫ్ మేనేజరు/మేనేజరు, కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్.........................బ్రాంచి.

**నకలు:**
బ్రాంచి సూపరువైజరు,కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిం., ........................................బ్రాంచి.

Scanned with OKEN Scanner

**Primary Agricultural Co.operative Credit Society Ltd.,**

_______________________________

Dt.

To
The Chief Executive Officer,
The Krishna District Coop. Central Bank Ltd.,
MACHILIPATNAM.

(Through the Branch Manager, Krishna DCC Bank Ltd., ____________________ Branch)

Sir,

Sub:- L.T. Loans - Return of discharged Mortgage Bonds -Request - Reg.

Ref:- 1. Cir.Lr.No.LT/CAC/MB/2007-08, dt.13.08.2007 of APCOB., Hyderabad.
2. Lr.No.1/LTW-Borrow./2007-08, dt.17.01.2008.

****

We request the Chief Executive Officer to kindly return the discharged Mortgage Bonds to our Society to enable us to return them to the original borrowers. The list of fully discharged loans and copy of resolution of the Board of Management of the PACS are herewith enclosed.

Yours faithfully,

PACS Chief Executive Officer

PRESIDENT

____________________PACS

Scanned with OKEN Scanner

# ఎకనాలెడ్జ్‌మెంటు

పూర్తిగా చెల్లించబడిన దీర్ఘకాలిక అప్పుల (LT Loans fully cleared) తాలూకు ఒరిజినల్ తనఖా బాండ్లు సంఖ్య ______________ బాండ్ల మొత్తము రూ. ______________ ది కృష్ణాజిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్., మచిలీపట్నం వారి నుండి ది ______________ న ముట్టినవి.

సం॥
(పేరు :                                        )
సంఘ ముఖ్య కార్య నిర్వహణాధికారి
____________________ పి.ఎ.సి.యస్.

సం॥
(పేరు :                                        )
సంఘ ప్రెసిడెంటు
____________________ పి.ఎ.సి.యస్.

Seal

Stamp

సాక్షులు :    1. (సం॥)
పేరు :
బ్రాంచి మేనేజరు
____________________ బ్రాంచి.

................................................................ ప్రాథమిక వ్యవసాయ సహకార

పరపతి సంఘం లి., నెం................................, ......................................

తేది....................... ఉదయం/సాయంత్రం .........గం॥లకు సంఘ ఆవరణలో సంఘ పాలకవర్గం వారు సమావేశమై చేసుకున్న తీర్మానపు వివరములు.

హాజరు: అధ్యక్షులు మరియు ........ మంది డైరెక్టర్లు

| విషయము నెం: | తీర్మానము నెం: |
|---|---|
| తేదీ ................. నాటికి మన సంఘము ద్వారా దీర్ఘకాలిక ఋణములు పొంది పూర్తిగా తీర్మానము చేసిన .......... మంది సభ్యులకు సంబంధించి కెడిసిసి బ్యాంకు, కేంద్ర కార్యాలయమునందుగల తనఖా బాండ్లను ..................... బ్రాంచి ద్వారా తెప్పించి సదరు సభ్యులకు వాపసు చేయుటకు గాను, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి., మచిలీపట్నం ముఖ్య కార్యనిర్వహణాధికారిగారిని సదరు తనఖా బాండ్లను వాపసు చేయవలసిందిగా కోరుచూ లేఖ వ్రాయు విషయము చర్చించుట గురించి. | తేదీ ................. నాటికి మన సంఘము ద్వారా దీర్ఘకాలిక ఋణములు పొంది పూర్తిగా తీర్మానము చేసిన యిందుతో జతపర్చబడిన జాబితా దాఖలా ..........మంది సభ్యులకు సంబంధించి కెడిసిసి బ్యాంకు, కేంద్ర కార్యాలయమునందుగల తనఖా బాండ్లను ...................... బ్రాంచి ద్వారా తెప్పించి సదరు సభ్యులకు వాపసు చేయుటకు గాను, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లి., మచిలీపట్నం ముఖ్య కార్యనిర్వహణాధికారిగారిని సదరు తనఖా బాండ్లను వాపసు చేయవలసిందిగా కోరుచూ లేఖ వ్రాయుటకు తీర్మానించటమైనది. |

సంఘ సీలు

డైరెక్టర్ డైరెక్టర్ అధ్యక్షులు

కార్యదర్శి

Scanned with OKEN Scanner